# ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం: 30

# ప్రత్యక్షత (మూడవ భాగము)

## (REVELATION (Part III)

గలతీ 1: 11-20, ... "మనుష్యులవలన నేను దానిని పొందలేదు, నాకెవడును దాని భోధింపను లేదు గాని యేసు క్రీస్తు బయలు పరచుట వలననే అది నాకు లభించినది"... (12వ వచనము)

ప్రత్యక్షతను గూర్చి దేవుని ప్రవక్త ఏమి చెప్పాడో మనము ఇంకా విందాము :

మీరు చూడండి, ఒక స్త్రీగాని ఒక పురుషుడు గాని ఒక్కసారి దేవునితో, దేవుడు ఏమైయున్నారో ఆ నిజమైన బయలు పరచబడిన విశ్వాసముతో (హెబ్రీ 11:6), నిజముగా ఛాంధవ్యములోనికి వచ్చినపుడు, ఏదియు, ఎన్నడును, ఏ సమయములోను తన దేవుని నుండి ఆ వ్యక్తిని వేరుచేయలేదు. అది పౌలు చెప్పియున్నాడని నేను నమ్ముతాను. "శ్రమయైనను, హింసయైనను, కరవైనను, వస్త్రహీనతయైనను, ఉపద్రవమైనను, ఖరమైనను క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపునా?" (రోమా 8:35-39), నీవు క్షేమముగా ఆయనలో లంగరు. వేయబడి యున్నావు, కారణము నీవు ఆ జీవమునకు నిర్ణయించబడియున్నావు.

కానీ సాతానుడు అతనిని కొంచెము మదవాలనుకొన్నాడు. అతనితో చుట్టూ త్రిప్పి వంచాలనుకొన్నాడు. పైకి అది చేయించాలనుకొన్నాడు. కాని మీరు చూడండి, యోబు పరిపూర్ణమైన తన దేవుని యొక్క ప్రత్యక్షతతో దేవుడు ఏమైయున్నాడు, దేవుడు ఆయనను ఎలా ప్రేమించాడో ఎరిగినవాడై అతడు కనిపెట్టాడు. పరిస్థితులు ఎలాయున్నప్పటికి లెక్కకాదు, అతడు తన విశ్వాసము రూఢి చేయబడుట కొరకు కనిపెట్టాడు. కారణము అతడు దేవునిపై పట్టుకలిగియుండెను, అదే ఒక ప్రత్యక్షత. (యోబు 19:25-27).

ఇప్పుడు రోగులైన మీరు, కుంటివారు, లేక దేవుని అవసరతగలవారు, మీరు నీతిమంతులుగా తీర్చబడి యున్నారని, అలాటి ప్రత్యక్షతను మీరు పొందగలిగినచో (రోమా 1 కొరింథీ 11), నీవు దేనికొరకు అడుగుచున్నావో, నిజానికి దానిని అడుగుటలో నీవు నీతిమంతుడువిగా తీర్చబడినట్లైతే, శ్రద్ధగా తనను వెదకు వారికి ఆయన ఫలమును దయచేయువాడని నీవు నమ్మినట్లైతే, నీతో లంగరు వేయబడిన ఆ విశ్వాసము నుండి ఎన్నడును ఏదియు నిన్ను వేరు చేయజాలదు. చూశారా? కాని మొదటగా అది నీకు బయలు పర్చబడవలసియున్నది. (1)

దేవుడు అది అలాగు అని చెప్పినపుడు, దానికి అది అంతే, ఇక అది అంతే, దేవుడు ఒక వాగ్దానము చేసినపుడు, నీ ఆత్మను దాని మీద వ్రేలాడ వేయుము, నీవు దానిని నమ్మగలిగినట్లైతే, దానిపై వ్రేలాడుము... నీవు దాని నమ్మలేకపోయినట్లైతే, దానికి దూరముగా యుండుము. అది నీకు హాని చేస్తుంది. కాని నీవు దానిని నమ్మినట్లైతే, దానితో నిలిచి యుండుము, ప్రపంచము యున్నంత నిశ్చయముగా, అది నిన్ను విజయమునకు తీసుకొని వెళుతుంది (1 యోహాను 5:4), (2)

ఇప్పుడు.., "విశ్వాసమనగా, దేవుని నుండి వచ్చు ఒక ప్రత్యక్షతయైయున్నది". ఇప్పుడు విశ్వాసమనగా"... ఒక ప్రత్యక్షత. అది ఒక ప్రత్యక్షతయైయున్నది. తన కృపద్వారా ఆయన నీకు దానిని బయలు పర్చియున్నాడు. దానికి నీవు ఏమియు చేసియుండలేదు. విశ్వాసములోనికి నిన్ను నీవు పనిచేయుంచుకొనలేదు. నీవు ఎన్నడూ విశ్వాసమును కలిగియుండలేదు. దేవుని కృపద్వారా అది నీకు ఇవ్వబడినది (1 పేతురు 1:13). దేవుడు నీకు దానిని బయలుపరుచును, అందుచేత విశ్వాసము ఒక ప్రత్యక్షతయైయున్నది. మరియు దేవుని సంఘమంతయు విశ్వాసము మీద నిర్మించబడియున్నది.

వినుట ద్వారా విశ్వాసము వచ్చును, వినుట ద్వారా ప్రత్యక్షత వచ్చును. అది ఒక వ్యక్తిగతమైన ప్రత్యక్షత, అదే విశ్వాసము అది బయలుపర్చబడిన విశ్వాసము.

ఈ మధ్యనే ఒక బాప్టిస్టు సేవకుడు నాతో అన్నాడు. ప్రత్యక్షతను నేను అంగీకరించలేనన్నాడు. నేనున్నాను... అప్పుడు నీవు బైబిలును అంగీకరించలేవు. నీవు క్రీస్తును అంగీకరించలేవు. కారణము ఆయన దేవుని ప్రత్యక్షతయైయున్నాడు. ఆయన శరీరములో బయలు పర్చబడిన దేవుడు ( 1 తిమోతి 3:16). అందుచేత మొత్తము సంఘము ప్రత్యక్షత మీద నిర్మించబడియున్నది (మత్తయి 16:13-20).

హేబేలు, విశ్వాసము ద్వారా, ప్రత్యక్షత (ఆ దినములలో బైబిలు వ్రాయబడలేదు)... హేబెలు విశ్వాసము ద్వారా కయీను కంటే మరి శ్రేష్ఠమైన బలి దేవునికి అర్పించెను. అతడు నీతిమంతుడని, దేవుడే సాక్ష్యము పలికెను. ఎలా? విశ్వాసము ద్వారా! ప్రత్యక్షత ద్వారా, దేవునికి మరి శ్రేష్ఠమైన బలిని అర్పించెను, కారణము అది పొలములోని ఫలములు కావని, అది రక్తమైయున్నదని అతనికి బయలు పర్చబడెను (ఆది 4: 3-4).

ఆ కారణము చేతనే కొందరు దానిని నమ్మగలరు, మరియు కొందరు దానిని నమ్మలేదు, కొందరైతే దానిని నమ్మినట్లు నటిస్తారు.

ఇలాటి జన సమూహములో, ప్రజలు ప్రార్ధనా వరుస గుండా వచ్చినపుడు, కొందరు దానిని నమ్మటం మీరు చూస్తారు. వారందరూ మంచి ప్రజలని మనము చెపుతాము. కొందరు దానిని నమ్ముటకు తీవ్రముగా ప్రయత్నిస్తారు, తమ్మును తాము దానిలోనికి ఎక్కించుకోవాలని ప్రయత్నిస్తారు. కొందరైతే ఏమాత్రము దానిని చేయలేరు. మరికొందరు,

కేవలము కృపద్వారా అది వారికి ఇవ్వబడినది (1 పేతురు 1:13) అదే భేధము, చూశారా? అది దానిని చేస్తుంది. అదే నిజమైన ప్రత్యక్షతమైయున్నది, కారణము విశ్వాసము దేవుని నుండి వచ్చు ప్రత్యక్షతయైయున్నది. అది మొదట బయలు పర్చబడవలెను.

యేసు దానిని తేటగా వ్యక్త పరిచాడు. ఆయన చెప్పినపుడు..."మొదట నా తండ్రి ఆకర్షించితేనే తప్పఎవడును నా యొద్దకు రాడు, లేక మొదటగా నన్ను అతనికి బయలు పర్చితేనే." (యోహాను 6:43-44).

మరొక విషయాన్ని నేను మీకు చెప్ప గోరుచున్నాను: ఆ క్రమమైన నాడి (కొట్టుకొనుట) పైపనిచేయుము. ఆ ప్రత్యేకమైన ఘడియ, యోహోషువా చేసినట్లుగా, మగ్దలేని మరియవలె, వారందరివలె. ఆక్షణములోనే నీకు ఏదైనా బయలు పర్చబడినపుడు దానిని లాగుకొనుము. దానిని పట్టుకొని యుండుము, ఆ ప్రత్యేకమైన ఘడియ ఇప్పుడు, నీవు నమ్మునట్లు నేను చేయలేను: నీకై నీవు దానిని నమ్మునట్లు చేసుకొనలేవు. దేవుడే నీకు దానిని ఇవ్వవలసియున్నది. నమ్మునట్లు చేయునది దేవుని వరమైయున్నది. (ఎఫెసి 2:8). నీ విశ్వాసము కాదు. దేవుని విశ్వాసము (మార్కు 11:22). నీ యొక్క జ్ఞానముతో కూడిన విశ్వాసము దానిని చక్కగా నమ్ముతుంది. కాని దేవుని యొక్క విశ్వాసము నీ హృదయము లోపల లేనట్లైతే... (గలతీ 2:19-21), చూశారా, నీ జ్ఞానముతో కూడిన విశ్వాసము దానిని నమ్మగలదు. దేవుడు నీకు దానిని బయలు పర్చువరకు నీ హృదయమంతటితో దానిని నమ్ముతూ యుందుము. చూశారా? దేవుడు నీకు దానిని బయలు పర్చువరకు దానిని కేవలము నమ్ముతూ యుందుము. (3)

ముందుకు వెళ్ళుము. దేవుని స్తుతించుట ప్రారంభించుము. చూశారా, అది ఆ వారి ఆత్మలోనికి వచ్చు వరకు అది వారి జ్ఞానముగానే యుంటుంది. (4)

ఇప్పుడు ఇది వింతైన విషయముగా మీరు దీనిని తలంచవద్దు, కారణము పౌలు దేవుని హస్తము క్రింద ఈ నమూనాను ఉంచినాడు. పౌలు మాత్రమే తన దినము కొరకు పూర్తి ప్రత్యక్షతను కలిగియుండెను. ఆ దినము యొక్క అన్య జనాంగములకు పౌలు ప్రవక్తయైన వర్తమానికుదని అంగీకరించి ఋజువు పర్చినారు. దాని విషయమై వాక్యములోని నిజమైన ఉదాహరణను చూడండి, పౌలు ఆసియా వెళ్ళవలెనని కోరినపుడు, దేవుడు అతనిని ఆటంకపరచెను, కారణము (ఆయన పిల్లలు) ఆయన గొట్టెలు మాసిదోనియాలో (మాసిదోనియావారు) వున్నారు, పౌలు ద్వారా ఆత్మ చెప్పనైయున్న దానిని వారు వినుటకు సిద్ధముగాయున్నారు, కాని ఆసియాలోని వారు వినుటకు సిద్ధముగా లేదు (అ(శికా 16:6-12).

ప్రతియుగములో ఖచ్చితముగా అదే నమూనాను మనము కలిగియున్నాము. ఆ కారణము చేతనే దేవుడిచ్చిన ఒక వర్తమానికుని ద్వారా ఒక నిర్ణీతమైన భాగములో వెలుగు వస్తుంది.

అటు తరువాత ఆ వర్తమానికుని నుండి నమ్మకముగా తర్ఫీదు పొందియున్న ఇతరుల పరిచర్య ద్వారా ఆ వెలుగు విస్తరిస్తుంది. కాని బయటకు వెళ్ళి భోధించువారు, వర్తమానికుడు చెప్పిన దానిని మాత్రమే భోధించుట ఎంత ప్రాముఖ్యమో వారు ఎన్నడూ నేర్చుకొనరు (2 తిమోతి 3:10-17బి1కొరింధీ 4:6-7), (గుర్తుంచుకోండి, పౌలు తాను చెప్పిన దానిని మాత్రమే. చెప్పాలని ప్రజలకు హెచ్చరిక చేశాడు 1 కొరింధీ 14:37, "ఎవడైనను తాను ప్రవక్తననియైనను ఆత్మసంబంధననియైనను తలంచుకొనిన యెడల నేను మీకు వ్రాయుచున్నవి ప్రభువు యొక్క ఆజ్ఞలని అతడు దృడముగా తెలిసికొనవలెను". ఏమిటి? దేవుని వాక్యము మీ యొద్దనుండి బయలు వెళ్ళెనా? మీ యొద్దకు మాత్రమే వచ్చెనా"?). వారు కొంత ఇక్కడ కలుపుతారు, అక్కడ కొంత తీసివేస్తారు, ఇక వర్తమానము ఎంత మాత్రము స్వచ్ఛమైనదిగా యుండదు, మరియు ఉజ్జీవము చనిపోవును. ఒకే స్వరమును తప్పక మనము వినుటకు ఎంత జాగ్రత్తగా వుండాలో, కారణము ఆత్మ ఒకే స్వరమును కలిగియున్నది, అదే దేవుని స్వరమైయున్నది (యోహాను 10:27-30). తాను చెప్పినది మాత్రమే చెప్పమని పౌలు వారిని హెచ్చరించియున్నాడు, అలాగుననే పేతురు కూడా హెచ్చరించాడు. అతడు వారికి ఏమని హెచ్చరిక చేశాడంటే, కనీసము తాను (పౌలు), ప్రత్యక్ష తద్వారా ఇచ్చిన ఒక మాటను కూడా మార్చలేనన్నాడు (గలతీ 1:6-12). ఓ, తన వర్తమానికుల విధానము ద్వారా దేవుని స్వరమును వినుట ఎంత ముఖ్యమైనదో గదా, తరువాత వారి ద్వారా ఏమి ఇవ్వబడినదో దానినే మనము సంఘమునకు చెప్పవలెను. (5)

విశ్వాసములో అతి గొప్ప భాగము మానసిక విశ్వాసమైయున్నది. దేవుని వాక్యము వినుట ద్వారా దేవుని గుర్తించుటలో అది ఒక మానసికమైన గ్రహింపును తెస్తుంది. కాని అది పైనుండి వచ్చినట్లైతే, ఓ, సోదరుడా, దీనిని అది ఎన్నడైన తాకినట్లైతే, అక్క డ ఒక దైవికమైన ఆత్మసంభంధమైన విశ్వాసమున్నది. అప్పుడు ఆ విశ్వాసము ఏమి చేస్తుంది? ఆ విశ్వాసము వాక్యమును మాత్రమే గుర్తిస్తుంది. ఏది ఏమి చెప్పినప్పటికి లెక్కకాదు, అది వాక్యమును మాత్రమే గుర్తిస్తుంది. "ఆది యందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద యుండెను. వాక్యము దేవుడైయుండెను. (మరియు వాక్యము ఇంకనూ దేవుడైయున్నాడు. మరియు వాక్యము శరీరధారియై మనమధ్య నివశించెను. (యోహాను 1:1-3), మరియు వాక్యమే మన విశ్వాసములోనికి క్రుమ్మరించబడుచుండగా, మన మానసిక విశ్వాసము ఒక ఆత్మ సంభంధమైన ప్రత్యక్షతగా మారుతుంది. "మరియు ఈ పునాధి మీద నా సంఘమును కట్టుదును", సంఘములో చేరుట అనే మానసిక తలంపు మీద కాదు, కాని ప్రత్యక్షతమీద. నీవు కలిగియున్న మానసిక విశ్వాసములోనికి కృపా ఊటలు క్రుమ్మరించబడినప్పుడు, అప్పుడు దానిమీద, ఒక ఆత్మసంబంధమైన ప్రత్యక్షతమీద, నా సంఘమును కట్టుదును. మరియు పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలబడజాలవు.". చూశారా? అవి దానికి వ్యతిరేకముగా ఉంటాయని చూపబడింది, కాని అవి ఎన్నడూ జయించలేవు. ఓ, ఎలాటి మహిమకరమైన సంగతి. (6)'

తనకు బయలు పర్చబడిన పరిశుద్ధాత్మ యొక్క ప్రత్యక్షత ద్వారా తప్ప ఏ వ్యక్తియు యేసే క్రీస్తుయైయున్నాడని చెప్పలేదు (1 కొరింథీ 12:3). చూశారా? మరియు నీవు అక్కడే యున్నావు. చుట్టూ మరలా తిన్నగా వెనుకనే, తిన్నగా వెనుకకు, ప్రత్యక్షతలోనికి, అది బయలుపర్చబడవలసియున్నది.

ఇక్కడ మత్తయి 16:17 మరియు 18వ వచనములో యేసు అడిగినపుడు... దానిని చదువుటకు మనకు సమయము లేదు. కాని మీరు వ్రాసుకొనగోరినట్లైతే, ఆయన అన్నాడు, మనుష్య కుమారుడు ఎవరని జనులు చెప్పుకొనుచున్నారు? వారిలో ఒకరన్నారు, నీవు మోషేవు, ఏలీయావు, లేక మరోకరువు".

"ఆయనన్నాడు, నేనెవరని మీరంటారు"?

పేతురన్నాడు. "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు".

ఆయనన్నాడు, "సీమోరు బర్యానా, నీవు ధన్యుడవు, ఏలయనగా రక్తమాంసములు నీకు దీనిని బయలు పర్చలేదు" పరలోకమందున్న నాతండ్రియే నీకు దీనిని బయలుపర్చినాడు. ఈబండమీద,, దేవుడు ఎవరైయున్నారో, యేసు ఎవరైయున్నారో అనే ఆత్మసంభంధమైన ప్రత్యక్షత మీద, ఆయన దేవుని ప్రత్యక్షతయైయున్నాడు. దేవుడు శరీరధారియై లోకమునకు బయలుపర్చబడెను. ఆయన లోకములో యుండెను దేవుడు క్రీస్తులో యుండి లోకమును తనతో సమాధాన పర్చుకొనుచుండెను (2 కొరింథీ 5:18–19). దీనిని బయలు పీర్చుచున్నాడు, దేవుడు ఒక మాంస దేహములో యున్నాడని బయలుపర్చుచున్నాడు. "నీవు క్రీస్తువు, అభిషేకించబడిన వాడు. దేవుని కుమారుడు",

ఆయనన్నాడు, "రక్తమాంసములు ఎన్నడూ దీనిని నీకు బయలుపర్చలేదు, కాని పరలోకమందున్న నా తండ్రియే దీనిని నీకు బయలు పర్చినాడు. ఈబండ మీద నా సంఘమును కట్టుదును (దాని బుతువులోని వాక్యము యొక్క ప్రత్యక్షత).

ప్రకటన గ్రంథము బైబిలులోని చివరి పుస్తకమైయున్నది. అది అవిశ్వాసులకు మూయబడియున్నది. ప్రకటన 22వ అధ్యాయములో అక్కడ చెపుతుంది." ఎవరైనను ఒక మాటను దానిలోనుండి తీసివేసినా, లేక ఒక మాటను దానికి కలిపినా, జీవగ్రంధములో నుండి అతని భాగమును నేను తీసివేయుదును". అప్పుడు అది అంతయూ విశ్వాసులకు ఇవ్వబడియున్నదని మనము గుర్తిస్తాము. ప్రకటన గ్రంథమును తెరచినపుడు, ఈ పూర్తి గ్రంధము యొక్క గ్రంధకర్త ఎవరైయున్నారని అది బయలు పరుస్తుంది, (ఆదికాండము నుండి ప్రకటన గ్రంధము వరకు ఆయన అల్ఫాయు మరియు ఒమెగాయునైయున్నాడని, తిన్నగా ఆది నుండి అంతము వరకు ఆయన యేసుక్రీస్తేనని), తన్ను గూర్చిన ఆయన పూర్తి మర్మమును, రాబోవుచున్న సంఘకాలములలో ఆయన ప్రణాళికలను బయలుపర్చుచూ, ఏడు ముద్రల ద్వారా వాటిని లోపల ముద్రించి యున్నాడు.

ఇప్పుడు, గ్రంథము వ్రాయబడియున్నది, కాని ఇప్పుడు గుర్తుంచుకోండి, అది ఏడు ముద్రలతో ముద్రించబడియున్నది. మరియు ఈ ఏడు ముద్రలు (ప్రకటన 10అ) భూమి మీదనున్న భూసంభంధమైన చివరి దూత (ప్రకటన 10:7) బూర ఊదు వరకు విప్పబడుటకు వీలులేదు. చూశారా? “చివరి దూత యొక్క వర్తమానము, బూర ఊదుచుండగా (యేడవదూత) ఆ యుగములో దేవుని మర్మము సమాప్తమగును”. ఇప్పుడు ఆ యుగములోనే మనము జీవించుచున్నాము.

లవొదకయ యుగములో మనము జీవించుచున్నామని మనందరకు తెలియును. (ప్రకటన 3:14-21), దాని తరువాత ఎన్నడూ మరొక యుగము లేదు. అది యుండజాలదు. కాబట్టి మనము లవొదకయ యుగములో జీవించుచున్నాము, ఆగ్రంధమును నిలిపియుంచిన ఈ యేడు ముద్రలు ప్రజలకు ఒక మర్మమైయున్నది. ఆ దినమున అవి తప్పక తెరువబడవలెను. దానినే ఆయన వాగ్దానము చేసియున్నాడు. ఇప్పుడు వాక్యమునకు బయట అది ఏమియు యుండదు. కారణము వాక్యమునకు నీవు దేనినీ కలుపరాదు మరియు వాక్యమునుండి నీవు ఏమియు తీసివేయకూడదు. అది ఎల్లప్పుడు వాక్యముగానే మిగిలియుండవలసియున్నది. కాని ప్రత్యక్షత దాని యొక్క సత్యమును బయలుపర్చవలెను. అది ఏమైయున్నది, మిగిలిన లేఖనమంతటిలో అది సరిపోవలసియున్నది. తరువాత దేవుడు. దానిని సత్యమని ఋజువు చేయును. చూడండి, దేవునికి తర్జుమా చేయు వారు అవసరము లేదు. ఆయనే తనకు సొంత అనువాదకుడు. ఆ కార్యములు జరుగునని ఆయన చెప్పినట్లుగా వాటిని నెరవేర్చుట ద్వారా ఆయన తన సొంత అనువాధమును చేయును. ఆదిలో ఆయన చెప్పినట్లుగా, “వెలుగు కలుగునుగాక”, అక్కడ వెలుగు కలిగి యుండెను (ఆది 1:3-5). దానికి ఏ అనువాధము అక్కరలేదు. అది ఋజువు చేయబడియున్నది. (7)

గుర్తుంచుకోండి, ఆయన దినమున ఆరాధించుచున్న కొందరు యధార్థవంతులైన ప్రజలతో యేసు మాట్లాడెను, ఆయన అన్నాడు, “వ్యర్థముగా మీరు నన్ను ఆరాధించుచున్నారు. (మార్కు 7:1-9), నిజమైన, యధార్థమైన ఆరాధన వారి హృదయాంతరంగములోనుండి వస్తుంది “ మనుషుల పారంపర్యాచారములను గైకొనుచు, వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు”. లేక వారి సంఘ శాఖా ఆచారములు, యధార్థముగా, భక్తిగా, వారు వుండవలసినంతగా గౌరవముగా వుండేవారు, మరియు అది పరిసయ్యులతో క్రొత్త ఏమియు కాదు, కయీను మరియు హేబెలు, ఆ మొదటగా ఆరాధించిన ఇద్దరు ఆరాధికులు ఈ భూమి మీదకు సహజమైన పుట్టుకతోనే జన్మించియున్నారు. అదే భావనతో సంపూర్ణముగా వచ్చి యున్నారు.

హేబెలు ఎంత భక్తిగలవాదో కయీను కూడా అంతే భక్తి గలవాడు. వారిద్దరూ బలిపీఠములను నిర్మించారు. వారిద్దరూ దేవుని ప్రేమించారు. వారిద్దరూ బలి అర్పణలను అర్పించారు. వారిద్దరూ ఆరాధించారు. వారిద్దరూ దశమభాగము చెల్లించారు. వారిద్దరూ

అంతయూ ఒక రీతిగా చేశారు. కాని హేబెలు, విశ్వాసము ద్వారా, అదే ప్రత్యక్షత యైయున్నది. దేవుని వాక్యము బయలుపర్చబడినది, తేట పర్చబడినది, బయటకు చూపబడినది, సత్యమని ఋజువు చేయబడినది,... మహిమ! కయీను ఒక కానుకను తెచ్చాడు. కాని దేవుడు దానిని సత్యమని ఋజువు చేయలేదు. దేవునికి ఆరాధన కావాలి, కయీను కానుక తెచ్చాడు కాని. దేవుడు దానిని సత్యమని ఋజువు చేయలేదు. కాని నిజమైన ద్వారము ద్వారా...

నీవంటావు, "మంచిది, అది నా సంఘమైయున్నది. మై...".

ఒక్క నిమిషము ఆగుము. అది మాట్లాడబడియున్న నిభంధనల ద్వారా దేవుడు తన వాక్యమును, దేవుడు తన సొంత వాక్యమును అనువదించును. చూశారా? కయీను అన్నాడు, "నేను భక్తిగలవాడను. నా సృష్టికర్తను నేను ప్రేమించువాడనై యున్నాను. ఈమంచి బలిపీఠమును నేను నీకు అర్పించుచున్నాను. ఈ అర్పణను నీకు అర్పించుచున్నాను. ప్రభువా, వీటన్నిటిని నేను నిర్మించియున్నాను, ఏలయనగా నేను నిన్ను ప్రేమించుదును". హేబెలు కూడా దానినే చెప్పాడు. ఇప్పుడు, ఒక్కటి మాత్రమే సత్యమని ఋజువు చేయబడినది, ఒక్కటి మాత్రమే ఋజువు చేయబడినది. దేవుడు దిగివచ్చి హేబెలు యొక్క అర్పణను స్వీకరించాడు, కారణము ప్రత్యక్షత ద్వారా అతడు దేవుని యొక్క అంగీకరించబడిన నిజమైన ద్వారమును తాకియున్నాడు.

ఇప్పుడు, లేఖనములగుండా తిన్నగా వస్తున్న కయీను ఆత్మను, చిన్నగా ఈ చివరి దినము వరకూ మీరు గమనించండి. మూల సిద్ధాంతముగా? మిగిలిన దానివలె ఎంత మూల సిద్ధాంతముగా వున్నదో చూడండి.

ప్రవక్తయైన బిలామును మరియు ప్రవక్తయైన మోషేను చూడండి. వారిద్దరూ 7 బలిపీఠములను కట్టారు (సంఖ్యా 23:27-30). యెహోవా యొక్క బలిపీఠములు. ప్రతి దాని మీద రక్తము యున్నది అంత మాత్రమే కాదు, ప్రతి బలిపీఠము మీద గొర్రె పొట్టేళ్లు) వున్నవి. సంఖ్యా గణితములో, ఖచ్చితముగా సరైన సంఖ్య, ఏడు. "పరిపూర్ణత", ఏడు గొట్టి పొట్టేళ్ళు, తిన్నగా ఒకే మాదిరిగా రెండు బలిపీఠములు. మూల సిద్ధాంత రీత్యా ఒక దానివలె, మరొకటి కూడా ఎంత సమానముగా వున్నదో చూడండి. కాని దేవుడు ఎవరిది సత్యమని' ఋజువుచేశాడు? ఆయన వాక్యములో యున్న దానినే ఋజువుచేశాడు. మూల సిద్ధాంతము వలన ఎక్కువ ఏమి కాదు అది దేవుని ప్రత్యక్షతయే భావమైయున్నది. (8)

లోక సంభంధమైన అందములో కయీను దేవుని ద్వారా జీవించాడు. పరలోకములో అతడు అదే చేశాడు. పాపము ఎన్నడూ ఏదెనులో ప్రారంభముకాలేదు అది పరలోకములో ప్రారంభమైనది తేజో నక్షత్రమైన లూసిఫర్ అందములో తన్ను తాను హెచ్చించుకొన్నాడు, మరియు మిఖాయేలు కంటే ఎక్కువ అందమైన రాజ్యమును కోరుకొనియున్నాడు. మరియు దేవుడు అందములో నివాసము చేయునని అతడు తలంచాడు (యెహెజ్కేలు 28:11-17).

మరియు కయీనును గమనించండి. అతడు రక్తబలిని ఇష్టపడలేదు. అతడు వచ్చి తన బలిపీఠము మీద పొలములోని ఫలములను అర్పించాడు. చాలా భక్తిగలవాడు, హేబెలు దేవునికి బలి అర్పణ చేచినట్లే అంతా ఖచ్చితముగా చేశాడు. ఆరాధనలో దేవుని ముందు సాగిలపడ్డాడు. ప్రతివిధముగా విధేయత చూపాడు. కాని వాక్య ప్రత్యక్షత లేకుండా చేశాడు. ఆది నుండి వాక్యమే దేవుని ప్రణాళిక యైయున్నది. కాని దేవుడు ప్రత్యక్షత ద్వారా బయలు పర్చబడతాడు, ఆయన సత్యము ఋజువు చేచినదే, మరియు గురుతు పెట్టినదే సరియైయున్నది. మతము కాదు, ఒక బలిపీఠముకాదు, సంఘమునకు చెందియుండుట కాదు, ఒక అర్పణ ఇచ్చుట కాదు, యధార్ధముగా యుండుట కాదు, కాని దేవుని వాక్యము యొక్క ప్రత్యక్షత ద్వారా, తన తల్లి ఒక పాము ద్వారా ఇవ్వబడిన ఒక ఆపిల్ పండును తినలేదని, సాతాను అను వ్యక్తితో (ఒక జంతువు రూపములో యున్న) లైంగిక సంభంధమును ఆమె కలిగియుండెనని, అది ఒక ప్రాకే జంతువు కాదు, బహుతెలివిగల, భూజంతువులన్నిటిలో బహుయుక్తిగల మానవుని రూపులో యున్న జంతువు, దాని విత్తనము మాత్రమే స్త్రీతో కలియునని దేవుడు, అతనికి బయలుపర్చెను. ఇప్పుడు, సైన్సు దానిని కనుగొనుటకు ప్రయత్నము చేయుచున్నది. మరియు వారు దానిని ఎన్నడూ కనుగొనలేరు, కారణము సర్పము యొక్క దేహములోని ప్రతి ఎముక మార్చివేయబడినది. బైబిలు దానిని ఆ రీతిగా చెప్పుచున్నది. (ఆది 3:1-7).

వ్యతిరేకముగా చూశారా, ఈ దుష్టయుగములో ఈ రెండు ఆత్మలు ఒకదానికొకటి ఎట్లు పనిచేయుచున్నవో? కయీను మరియు హేబెలు, ప్రతి ఒక్కరూ భక్తిగానే యున్నారు. అవి ప్రారంభించబడినట్లుగానే ఇంకనూ, వారి ఆత్మలు మరలా వారి తలల మీదకు వచ్చు చున్నవి. ఒకరు అందము ద్వారా, జ్ఞానముద్వారా, విద్యద్వారా, సైన్సుద్వారా, మరియు నీతిశాస్త్రముల ద్వారా ఆరాదించాడు మరొకడు విశ్వాసము ద్వారా, దేవుని వాక్య ప్రత్యక్షత ద్వారా ఆరాధించాడు.

కాని వధువు పెండ్లి కుమారుని లో భాగమైయున్నది, ప్రతివిషయములో ఆయనకు నమ్మకముగా యుంటుంది, వివాహము కొరకు, ఐక్యపర్చబడుట కొరకు, ప్రపంచ సంఘముల సమాఖ్యలో ఐక్యమగుటకు కాదు, కాని మధ్యాకాశములో పెండ్లి విందులో ఐక్యమగుటకు ఎదురుచూచుచున్నది (1 థెస్స 4:15-17). బైబిలులోని ఏడు ముద్రలలోని మర్మములు ఆమెకు బయలు పర్చబడి, ఆమెకు ఇవ్వబడియున్నవి. వంచకుని యొక్క మూఢత్వమును ఆమె చూచుచున్నది. దరిదాపుగా ఎన్నకోబడిన వారిని మోసపుచ్చునంతగా సత్యమునకు ఎంతో దగ్గరగా యున్నది (మత్తయి 24:24) ఆమె దానిని చూచును. (9)

కాని సంఘమునకు, వధువుకు, ఎత్తబడుట ఆమెకు ఒక ప్రత్యక్షతయైయున్నది. అది ఆమెకు బయలు పర్చబడినది, (ఆప్రత్యక్షత) క్రీస్తు యొక్క నిజమైన వధువు ఆ ఎత్తబడుట యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచున్నది.

ఇప్పుడు అది ఒక ప్రత్యక్షతమైయున్నది. కారణము ప్రత్యక్షత విశ్వాసమైయున్నది. అదిబివిశ్వాసమైయుండకుండ నీవు ఒక ప్రత్యక్షతను కలిగియుండలేవు. విశ్వాసము ఒక ప్రత్యక్షతమైయున్నది. కారణము అది ఏదో నీకు బయలు పర్చబడియున్నది. విశ్వాసము ఒక ప్రత్యక్షతమైయున్నది. అది అబ్రహాముకు బయలుపర్చబడినట్లుగానే, ఆ విశ్వాసము నీకును ఏదో బయలు పర్చబడియున్నది. బయలు పర్చబడిన దానికి వ్యతిరేకముగా యున్న అతడు లేనట్టుగానే పిలచెను. (రోమా 4:16–22). ఇప్పుడు విశ్వాసము... ప్రతి దానిని అదే విశ్వాసమైయున్నది, దేవుని ప్రత్యక్షతయైయున్నది. సంఘము ప్రత్యక్షత మీద నిర్మించబడినది. పూర్తి శరీరము. (10)

ఇప్పుడు ప్రజలు మూడు మూల పదార్ధములలో జీవిస్తారు. మొదటిది, మానవ వివేకము, రెండవది దైవిక ప్రత్యక్షతమైయున్నది. మూడవది దర్శనమైయున్నది.

ఇప్పుడు, ఇది ప్రార్ధనలో, మానవ వివేకముతో నీవు ఎవరికొరకైనా ప్రార్ధించినపుడు, మనమంటాము, “మంచిది, మీరు బాగవు తారని నేను నమ్ముచున్నాను, చూశారా, నేను నమ్ముచున్నాను. నేను నీతో నమ్ముచున్నాను. నేను నాకున్న విశ్వాసమంతటిని ఉ పయోగించి. ప్రయత్నించుచున్నాను”. అదే మానవ వివేకము.

రెండవది, దైవిక ప్రత్యక్షతయైయున్నది. నీకు ఏదైనా బయలు పర్చబడినపుడు, అది జరుగబోవు చున్నదని నీ హృదయములో నీకే తెలియును. ఇంకనూ అక్కడ ఏమియు లేదు, కాని అది కేవలము ఒక ప్రత్యక్షత.

మూడవది దర్శనమైయున్నది. మామూలుగానే అది “యెహోవా ఈలాగు శెలవిచ్చుచున్నాడు”. యైయున్నది. అది పరిపూర్ణమైనది మరియు సరియైనది. (11)

చూడండి, ఇక్కడే మర్మమున్నది. లేఖనము ఒక మర్మమైయున్నది – అది ముందుగా దాచబడిన సత్యమైయున్నది, ఇప్పుడు దైవికముగా బయలు పర్చబడినది. కాని అది ప్రత్యక్షతకు వేరుగా ఇంకనూ మిగిలియున్న ఒక సహజాతీతమైన మూలపదార్ధము. (12) ఆయన మర్మము ఆయనకు ప్రియమైన వధువుకు మాత్రమే బయలు పర్చబడుతుంది. (13)

యేసు పిలాతుతో చెప్పిన ఒక మాటను గూర్చి కొన్ని క్షణముల క్రితము నేను ఆలోచించుచున్నాను. “అది నీకు ఎవరు చెప్పారు?” లేక “అది నీకు బయలు పర్చబడినదా? నీకు ఈ విషయములు ఎలా తెలియును? మరొక మాటలో. ఆ మాట ఏమైయున్నదో. సరిగ్గా ఇప్పుడు నాకు తెలియదు నేను దానిని చదివి చాలా కాలమైంది, కాని, అది ఏమిటని ఎలా నీవు గుర్తించగలవు... ఎలా... ఇది నీకు ఎవరు బయలు పరిచారు? ఎవరైనా కొందరు మనుషులు నీకు దీనిని చెప్పారా? లేక”, యేసు చెప్పినట్లుగా,

“పరలోకమందున్న నా తండ్రియే దానిని నీడు బయటు పర్చలేదా? నీవు దానిని ఎలా నేర్చుకొన్నాను, రెండవ చేతి నుండా లేక దేవుని నుండి వచ్చిన ఒక పరిపూర్ణ ప్రత్యక్షతయా? (యోహాను 18:28–40)

ఈ ప్రభు రాత్రి భోజనములో, ఒక క్రమములో నేను దాని కొరకు పైకి వెళతాను, “మంచిది. మిగిలిన వారందరూ దీనిని తీసుకొంటారు, నేను తీసుకొంటాను”? అంటారు. నేను ఆయనలో ఒక భాగమైయున్నాని, మరియు నీలో ఒక భాగమైయున్నానని అది ఒక ప్రత్యక్షతయైయున్నది. నేను నిన్ను ప్రేమిస్తాను మరియు నేను ఆయనను ప్రేమిస్తాను. దేవునికి మన యొక్క ప్రేమ గురుతుగా, మరియు మన ప్రేమ మరియు ఒకరిలో ఒకరు మన సహవాసమునకు గురుతుగా దీనిని మనమంతా కలసి తీసుకొనుచున్నాము. (14)

దేవుని కార్యములు ఏమనిషికి తెలియవు. దేవుని ఆత్మకు తప్ప, మరియు దేవుని ఆత్మ ఎవరికి బయలుపర్చునో వారికి తప్ప, ఈ లోకములో యున్న ప్రతి దాని కంటెను ప్రత్యక్షత ఎ కొరకే ఎక్కువగా మనము దేవునికి ప్రార్ధన చేయలెను. మనము బైబిలును అంగీకరించియున్నాము, దానిలోని గొప్ప సత్యములను మనము అంగీకరించియున్నాము. కాని ఇంకనూ అది ఎక్కువ మందికి యధార్ధమైనదిగా లేదు, కారణము ఆత్మద్వారా ప్రత్యక్షత అక్కడలేదు. వాక్యము బ్రతికించబడియుండలేదు. (15)

గవర్నమెంట్ ద్వారా ప్రజలను క్రైస్తవ్యమునకు మార్చవలసిన పనిలేదు, కాన్ని దేవుడు క్రీస్తులో యున్నట్లుగా నీలోని క్రీస్తు యొక్క ప్రత్యక్షత ద్వారా మార్చవలసియున్నది.

దేవుడు క్రీస్తులో యున్నట్లుగా, క్రీస్తు నీలో యున్నాడు (కొలస్సీ 1:26–29). దేవుడు క్రీస్తులో ఏమి చేశాడో, క్రీస్తు నీలో అదే చేయును. క్రీస్తులో దేవుడు ఏ సూచన క్రియలను చేశాడో, వాటినే క్రీస్తు నీలో చేయును. ఓ, అది అందముగా లేదా? యేసు చెప్పాడు, ఆదినమున (యోహాను 14:19–20) అది ఈ దినమున ఆదినమున, ప్రత్యక్షత బయలుపర్చబడినపుడు, నేను తండ్రియందును, తండ్రి నాయందును, నేను మీయందును, మరియు మీరు నా యందును యున్నారని, ప్రత్యక్షత బయలు పర్చబడినపుడు

మీరు తెలుసుకొంటారు. ఆ దినమున, నేను నా తండ్రియు ఒక్కటేనని మీరు తెలుసుకొంటారు. నేను తండ్రియందును, మరియు తండ్రి నాయందును, తరువాత ప్రత్యక్షత ముందుకు వచ్చినప్పుడు, అప్పుడు నేను మీయందును మరియు మీరు నాయందును యున్నారు. (16)

=వటవతీవఅ౦్వం:

1. నేను వినియున్నాను. అయితే ఇప్పుడు చూచుచున్నాను. (Vol. 7. No. 3) 55–57.

2. యెహెూవా యీరే పార్పు. పేరా 38(3).

3. క్రియలు ద్వారా వ్యక్తపరచబడిన 115–118–186–327)
విశ్వాసము. పేరా (105–107–126, 128,

4. క్రీస్తు యొక్క స్వరూపము, (59–0525). పేరా 14/15.

5. స్మూర్న సంఘకాలము. బుక్ పేజి. 156

6. దేవదూషణ నామములు, పేజి 19౦22/17)

7. ఎత్తబడుట. పేరా 69–77

8. దేవుడు ఏర్పరచిన ఆరాధన స్థలము (Vol. 7. No. 4) పేరా 81–86.

9. ఈ దుష్టయుగపు దేవుడు కాలము. పేరా 80–81, 164/(10).

10. ఎత్తబడుట. పేరా –65.

11. ఓడ. (Vol. 26. No. 18) పేరా 6–9

12. అయ్యలారా ఇదేనా ఆ సమయము. పేజి 30–31.

13. క్రీస్తు బయలు పరచబడిన దేవుడైయున్నాడు. పేజి. 71

14. సహవాసము. (Vol. 8. No. 4) పేరా 63

15. యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్షత. పేజి. 31

16. క్రీస్తు బయలుపరచబడిన దేవుడైయున్నాడు. పేజి 65.